2. సృష్టినంతటిని నీ మాటచేత - సృజియించితివిగా
మా దేవ దేవా - నీ ఘనమగు మహిమన్ - వర్ణింపతరమా -
స్తుతియింతు నా రక్షకా ॥జీవిత॥

3. కలుషాత్ములమైన మా కొరకు నీ - విలువైన ప్రాణంబు
నర్పించితివిగా-కల్వరిగిరిపై చూపిన ప్రేమన్-స్తుతియింతు
నా రక్షకా ॥జీవిత॥

4. పరిశుద్ధమైన నీ సన్నిధిలో- శాశ్వతమైన నీరాజ్యంబులో
ప్రేమతో నన్ను చేర్చుకొంటివిగా -స్తుతియింతు నారక్షకా ॥

## 654

ప॥ తరతరాలలో, యుగయుగాలలో, జగజగాలలో
దేవుడు ....దేవుడు....యేసే దేవుడు ఆ....ఆ...ఆ...ఆ..
హల్లెలూయా-హల్లెలూయా - హల్లెలూయా - హల్లెలూయా

1. భూమిని పుట్టించకమునుపు - లోకము పునాది లేనపుడు ॥దే॥
2. సృష్టికి శిల్పకారుడు - జగతికి ఆదిసంభూతుడు ॥దే॥
3. తండ్రి కుమార ఆత్మయు - ఒకడై యున్నా రూపము ॥దే॥

## 655

ప॥ దయచేయుము పాపక్షమా - దయచేయుము పాప క్షమా -
యేసుని రక్తము - రక్తము వల్లనే ॥

1. తుడుపుము పాపపుడాగులు - తుడుపుము పాపపుడాగులు ॥యేసు॥
2. అనుగ్రహించు జయంసదా - అనుగ్రహించు జయంసదా ॥యేసు॥
3. ఇమ్ము నిజసమాధానము - ఇమ్ము నిజసమాధానము ॥యేసు॥
4. పరమపురిని జేరనిమ్ము - పరమపురిని జేరనిమ్ము ॥యేసు॥

## 656

ప॥ దేవుడు మనకు ఎల్లప్పుడు తోడుగనున్నాడు (3)

1. ఏదేనులో ఆదాముతో నుండెన్ - హనోకుతోడ నేగెను
దీర్ఘ దర్శకులతో నుండెన్ - ధన్యులు దేవుని గలవారు ॥తోడుగ॥



2. దైవాజ్ఞను శిరసావహించి - దివ్యముగ నబ్రాహాము - కన్న
కొమరుని ఖండించుటకు - ఖడ్గము నెత్తినయపుడు ॥తోడుగ॥

3. యోసేపు ద్వేషించబడినపుడు - గోతిలో త్రోయబడినపుడు
శోధనలో చెరసాల యందు సింహాసన మెక్కినయపుడు ॥తోడుగ॥

4. ఫరోరాజు తరిమిన యపుడు - ఎర్రసంద్రపు తీరమున
యోర్దానునది దాటినపుడు - ఎరికో కూలినయపుడు ॥తోడుగ॥

5. దావీదు సింహము నెదరించి - ధైర్యాన చీల్చిన యపుడు
గొల్యాతును హతమార్చినపుడు - సౌలుచే తరుమబడి నపుడు ॥తోడుగ॥

6. సింహపుబోనులో దానియేలు- షద్రకు మేషాకబెద్నెగో
అగ్ని గుండములో వేయబడున్ - నల్గురుగా కనబడినపుడు ॥తోడుగ॥

7. పౌలు బంధించబడినపుడు - పేతురు చెరలోనున్నప్పుడు
అపోస్తలుల విశ్వాసులు - హింసింపబడిన యపుడు ॥తోడుగ॥

## 657

ప॥ దేవునికి స్తోత్రము గానము - చేయుటయే మంచిది
మనమందరము స్తుతిగానము- చేయుటయే మంచిది

1. యెరుషలేము యెహోవాయే - కట్టుచున్నవాడని (2)
ఇశ్రాయేలీయులను పోగుచేయువాడని ॥దేవుని॥

2. గుండె చెదరిన వారిని - బాగుచేయువాడని
వారి గాయములన్నియు - కట్టుచున్నవాడని ॥దేవుని॥

3. నక్షత్రముల సంఖ్యను - ఆయనే నియమించును
వాటి కన్నియు పేరులు - పెట్టుచున్నవాడని ॥దేవుని॥

4. ప్రభువు గొప్పవాడును - అధిక శక్తి సంపన్నుడు
జ్ఞానమునకు ఆయనే -మితియు లేనివాడని ॥దేవుని॥

5. దీనులకు అండాయనే - భక్తిహీనుల కూల్చును
సితారాతో దేవుని - స్తుతులతో కీర్తించుడి ॥దేవుని॥

6. ఆయన ఆకాశమున్ - మేఘములతో కప్పును
భూమి కొరకు వర్షము -సిద్ధపర్చువాడని ॥దేవుని॥